## కాలమ్ దాటని కథ

### లాటరీ టిక్కెట్

ఒక సాయంసమయంలో వ్యాహ్యాళికై బయటకు వెళ్తే ఎక్కడ చూసినా లాటరీ టిక్కెట్లు అమ్మే షాపులు. ఎందుకు ప్రజలు లాటరీ టిక్కెట్లు కొంటారా అని ఆలోచిస్తూ ముందుకు అడుగువేశాను. ఒక షాపు ముందు బోర్డు చూశాను. తన షాపులో ఇంతకుముందు కొన్నవాళ్ళకు లక్ష రూపాయిల ప్రైజులు వచ్చాయని వ్రాసివుంది దానిమీద. ఆ షాపులో ఎక్కడలేని రష్.

ఈ మోసపు ప్రపంచంలో స్వశక్తిమీద లక్షాధికారులము కాలేమని బహుశా ప్రజలకు అనుమానమేమో! కొంతసేపు నా గురించే నేను ఆలోచించాను. తను ఎంత కష్టపడ్డా, అంతే జీతం. పెరుగుతున్న ధరలతో పోల్చుకుంటే, ఈ వచ్చే జీతం చాలదేమో అని అని పిస్తుంది. నాలోని ఆశ ఒక్కసారి పైకి విజృంభించింది. నేనూ ఆ షాపులో అడుగిడి, ఒక టిక్కెట్టు కొని, నా అదృష్టం మర్నాడు పేపరులో చూసుకోవచ్చని ఆలోచిస్తూ ఇంటికి చేరాను.




మర్నాడు ప్రొద్దునే లేచి పేపరులో చూసుకున్నాను. అంతే కళ్ళు తిరిగిపోయాయి. నాటిక్కెట్టుకు ఫస్ట్ ప్రైజు వచ్చింది. లక్షాధికారి నయ్యానని సంతోషం. ఆ డబ్బుతో ఏమి చేయాలని ఆలోచనలు మొదలు పెట్టాను. మొదట ఒక కొత్త స్కూటరు, ఒక కలర్ టి.వి. కొందామని తేల్చాను. వెంటనే అమలుపర్చాను కూడా. ఒకరోజు స్కూటరుమీద వెళ్తాంటే, ఎక్కడ చూసినా ఆటోలే. ఎన్నిసార్లు హారన్ కొడుతున్నా దారి ఇవ్వడంలేదు. ఇహ లాభంలేదని నేను "ప్రక్కకు తప్పుకోండ"ని అరవడం మొదలుపెట్టాను.

ఆ అరుపులు విన్న మా శ్రీమతి వచ్చి తట్టిలేపితే అప్పుడు తెలిసింది ఇదంతా కలని. దీనికంతా కారణం నేను కొన్న లాటరీ టిక్కెట్టని అనిపించింది. వెంటనే బజారుకెళ్ళి, అదృష్టం చూసుకుంటే-ఏముంది! ఏమీ రాలేదు. అప్పుడు తెలిసింది ప్రజలు లాటరీ టిక్కెట్లు కొనటానికి కారణం-కనీసం కలల్లోనైనా లక్షాధికారులయ్యే అదృష్టం కలిపిస్తుందని!

—సి.వి.రమణ, డెహ్రాడూన్

"అయామ్ వెరీసారీ పల్లవీ-రియల్లీ సారీ" అతని గొంతు ఒణికింది.

"కొంచెం మంచినీళ్ళిస్తావా" పల్లవి లేచింది.

గాజు గ్లాసుతో మంచినీళ్ళందించింది.

చేయి పట్టుకుని ప్రక్కన కూర్చోబెట్టుకున్నాడు. రెండు భుజాలూ పట్టుకొని ఆమె మొహాన్ని తన చెక్కిలికి చేర్చుకుందామనుకున్నాడు. కానీ చెయ్యలేక పోయాడు. ఆమె భుజాల్ని నొక్కి అలాగే వదిలేసేడు.

ఆమె అమాయకమైన మొహాన్ని చూడలేనట్టు కళ్ళు మూసుకున్నాడు. ఆమె మొహాన్ని తొడమీద ఆనించి పడుకోబెట్టు కున్నాడు.

అదురుతున్న ఆమె గుండె చప్పుడు అతని హృదయానికి వినబడుతోంది.

ఆమె చేతిని ఒదల్లేక హృదయానికి అదుము కున్నాడు. పెదాలకు ఆనించి ముద్దు పెట్టుకున్నాడు.

పల్లవికి అత వెందుకో చాలా బాధ పడుతున్నట్టనిపిం

సినిమా నరాల్ని మెలిపెట్టేస్తుంటే-ఎప్పటికోగాని నిద్ర పట్టని బద్ధకం.

కళ్లు తెరిచేటప్పటికి ఆవిడ నాకు బాగా ప్రక్కన కూర్చొని పైట జారవిడిచి నా చేతిని-అలా మొదలయింది నా సెక్స్ జీవితం.

తరవాత రాత్రిళ్ళు నా గదిలోనే పడక. ఆవిడ-కోర్కెలు నేర్పిన పాఠాలో, కొక్కోకమే చదివిందోగాని రోజుకో శృంగార సోపానం ఎక్కించేది. యిద్దరం కలిసి శిఖరాగ్రం చేరుకుని చుట్టూ చూసేసరికి నాకు పరీక్ష తప్పింది. ఆమెకు నెల తప్పింది.

ఎ.ఎస్.ఐ.యి. చదవమని మద్రాసు పంపించారు. కావల్సినంత డబ్బు. కళ్ళుగానని కామం. పెద్దా చిన్నా భేదం లేదు. దృష్టెప్పుడూ చీర కుచ్చెళ్ళలోనూ, జాకెట్టు లోతుల్లోనూ. ఎదర వున్నది పిచ్చికుక్కా, గజ్జికుక్కా అన్న విచక్షణ లేకుండా వ్యభిచరించేను. రోగాల గురించి తెలియనితనం సగం, నిర్లక్ష్యం సగం. పాతికేళ్ళు




చింది. తనను తాను సముదాయించుకోడానికి అతను చేస్తున్న ప్రయత్నం కూడా అర్థమయింది.

"పల్లవీ నీ జీవితానికి చరణాలనయ్యే అదృష్టం నాకు లేదేమో!" పల్లవి అతని ఒడిలోనించి లేవబోయింది. అతను లేవనివ్వలేదు.

"పడుకో పల్లవీ లేవకు. నేను చెప్పేదంతా పూర్తిగా విను." ఆమె జడ క్రిందకు వ్రేలాడుతోంది పింఛంలా. అతని చేతిలో జాకెట్టు హుక్కులు ఆరూ అవలీలగా వూడిపోయాయి.

పచ్చటి వీపును అతని చెయ్యి వెచ్చగా నిమురు తోంది.

"పద్దెనిమిదేళ్ళ వయసు. నూనూగు మీసాలు వస్తున్నా అమ్మ యింకా పసివాడిననే అనుకుంటున్న సమయం-నా వయసుని మా వంట మనిషి గుర్తించింది. ఆమె బాల్య వితంతువు. చేసిన పనికీ, తిన్న తిండికీ గట్టి పడిపోయిన ఒళ్ళు. ఒక రోజు నాకు బెడ్ కాఫీ పట్టుకొచ్చింది మేడమీదకి. రాత్రి చూసిన

వచ్చేసరికి కామశాస్త్రం రాయగల పాండిత్యం సంపాదించాను.

బొంబాయిలో ఉద్యోగమయింది. క్రొత్త మనుషులు, క్రొత్త వాతావరణం. బ్రహ్మచారి-పెద్ద జీతం-ఒడ్డూ పొడుగూ ఆడపిల్లలకు ఎరలయ్యాయి. విసుగులేని శృంగారం, వ్యవధి నివ్వని వ్యభిచారం.... ఒంట్లో సూదులతో పొడుస్తున్నట్టు బాధ వస్తుంటే తప్పని సరై డాక్టర్ దగ్గిరకెళ్ళేను. అన్ని పరీక్షలూ జరిపి జీవితంలో సుఖాలనుభవించాల్సిన రోజులయిపోయాయన్నాడు. వాటి తాలూకు ఫలితాలననుభవించడానికి సిద్ధపడమన్నాడు. నాకీ లోకం మీద ఎక్కడలేని కసీ పుట్టుకొచ్చింది. అందరిమీదా కసి తీర్చుకుందామనుకున్నాను. విజృంభించాను. ఫలితం రోగం మరింత విజృంభించింది. శరీరం రంగు మారిపోడం మొదలుపెట్టింది.

"పెళ్ళి పేరుతో నీ బంగారంలాంటి ఒంటిని, అమాయకమైన నీ భవిష్యత్తునూ పాడుచేస్తే వచ్చే